సమాచారం

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మేడ్చల్: మరమ్మతుల కారణంగా సోమవారం రాజబోల్లారం సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శశిధర్‌రెడ్డి తెలిపారు. రాజబోల్లారం, రాజబోల్లారం తండాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు.., అదేవిధంగా డొమెస్టిక్, అగ్రికల్చర్, ఇండస్ట్రియల్ సర్వీసులకు సరఫరా ఉండదని ఏఈ చెప్పారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఘట్‌కేసర్: ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత-2023 అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ వేమనరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో వ్యక్తిగత సామాజిక, మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల వర్గీకరణ, చెత్త సేకరణ, చెత్తలో కళాకృతుల తయారీ, తడి చెత్త వినియోగానికి కృషి చేస్తున్న మహిళలు అవార్డుల దరఖాస్తుకు అర్హులన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 23లోపు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, ఎంపికైన వారికి జూన్ 5న జరగనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో అవార్డు అందజేస్తామని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

రేపు దివ్యాంగుల బస్‌పాస్ మేళా

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ బస్ ప్రయాణ ప్రాంగణంలో మండలంలోని దివ్యాంగుల కోసం మంగళవారం డిస్ట్రిక్ బస్, సిటీ బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు టీఎస్ ఆర్టీసీ సికింద్రాబాద్ రెతిఫైల్ వికలాంగుల బస్‌పాస్ ఇన్‌చార్జిలు రాంచందర్, ఉదయ్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మేళా నిర్వహిస్తామన్నారు. ఒక బస్ పాస్‌కు రూ.50లు చెల్లించాలని, సదరం సర్టిఫికెట్‌తో పాటు ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో వెంట తీసుకురావాలన్నారు. మండలంలో ఆర్థోపెడిక్ సమస్యలున్న వారు సదరం సర్టిఫికెట్‌లో 40 శాతం పైన ఉండాలని, చెవిటి, మూగ వారికి వంద శాతం, మానసిక సమస్యల ఐక్యూ 69 శాతంలోపు ఉన్నవారు బస్‌పాస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నియామకం



నియామకపత్రం అందుకుంటున్న ప్రకాశ్

శామీర్‌పేట్: వైఎస్ఆర్‌టీపీ మూడుచింతలపల్లి మండలాధ్యక్షుడిగా కవాడి ప్రకాశ్ నియమితులయ్యారు. మేడ్చల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పాకాల డానియెల్ ఆధ్వర్యంలో లక్ష్మాపూర్ గ్రామంలో ఆదివారం మూడుచింతలపల్లి మండల సమావేశం నిర్వహించారు. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కవాడి ప్రకాశ్‌కు వైఎస్ఆర్‌టీపీ మండలాధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యాదిరెడ్డి, హన్మంత్, నర్సయ్య, హరికృష్ణ, దర్శనం, పెంటయ్య, సాయిలు, నర్సింహా, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

రక్తదాన శిబిరం



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

మేడ్చల్: పట్టణంలో మేడ్చల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో యువకులు, బీజేపీ నాయకులు పాల్గొని రక్త దానం చేయగా వారికి నిర్వాహకులు ప్రశంసా పత్రాలు అందజేశారు. శిబిరంలో బీజేపీ నాయకులు అంజనేయులు, ప్రేందాస్, ఈశ్వర్, హేమలతారెడ్డి, సీఎంరాజు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన్‌కల్‌కు రూ.10లక్షలు మంజూరు



నిధుల విడుదల పత్రాలను అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్: సీడీపీ నిధుల కింద మండలంలోని నూతన్‌కల్ గ్రామానికి మంత్రి మల్లారెడ్డి రూ.10లక్షలు మంజూరీ చేసి నిధుల విడుదల పత్రాలను సర్పంచ్ కవితజీవన్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భాగ్యారెడ్డి, రాజమల్లారెడ్డి, యూనుస్ పాషా, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

- ఆధార్ లేనిదే.. బ్యాంకుతో సహా మరెక్కడైనా పనులు జరగాలంటే కష్టమే
- పదేళ్లకోసారి కార్డును నవీకరించుకోవాలని కేంద్రం ఆదేశం
- ఆధార్ అప్‌డేట్ కోసం అందుబాటులోకి మీసేవా, ఆధార్ కేంద్రాలు



అన్నింటికీ ఆధార్

సాక్షి,మేడ్చల్ జిల్లా: ఆధార్ కార్డు ఇప్పుడు తప్పనిసరి అయ్యింది. రుణాలు పొందాలన్నా.. బ్యాంకు ఖాతా తీయాలన్నా.. ఆస్తిపరమైన లావాదేవీలకు.. జనన ధ్రువీకరణ పత్రానికి.. ఇలా ఏ అంశానికైనా ఆధార్ లేనిది పనులు జరగడం లేదు. ఇంటి పేరు, చిరునామా వేర్వేరుగా ఉన్నా, తప్పులు దొర్లినా అది ఉపయోగపడటం లేదు. పదేళ్లకోసారి కార్డులో వివరాలను నవీకరించుకోవాలని కేంద్రం ఆదేశించింది. ఇప్పటి వరకు అప్‌డేట్ చేసుకోని వారు వెంటనే చేసుకోవాలని చెబుతోంది. ఈ మధ్య కాలంలో అప్‌డేట్ చేసుకుంటే నవీకరణ అవసరం లేదు. పట్టణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు నవీకరణకు మీసేవా, ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. గ్రామాల్లో ప్రత్యేక శిబిరాల ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

- **పేరులో మార్పు:** పేరులో సవరణ కోసం తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కలిగిన ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. పదోతరగతి మెమో, ఓటరు గుర్తింపుకార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధిహామీ జాబ్ కార్డు, సదరం ధ్రువీకరణ పత్రం తదితర వాటిలో ఏదైనా జత చేయాలి. ఉద్యోగులు గుర్తింపు కార్డు, తహసీల్దార్ ఇచ్చే కుల ధ్రువీకరణపత్రం సమర్పించవచ్చు.
- **పుట్టిన తేదీ:** ప్రస్తుతం చిన్నారులకు తప్పనిసరిగా జనన ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుంది. కార్డులో ఒక్కసారి మాత్రమే పుట్టిన తేదీని మార్చుకునే వీలుంది. రెండోసారి కావాలంటే రాష్ట్ర రాజధానిలోని యూఐడీఏఐ కార్యాలయానికి వెళ్లి తగిన వివరణ ఇస్తూ.. ఆధారాలు, ధృవీకరణ పత్రాలు అందజేయాల్సి ఉంటుంది.
- **చిరునామా:** ప్రతి పదేళ్లకోసారి కార్డులో చిరునామా, స్థానికతను నిర్ధారించుకుంటూ నవీకరణ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి చిరునామా ధ్రువీకరణను జత చేయాలి. గతంలో గెజిటెడ్ అధికారుల సంతకంతో పేరు, తండ్రి పేరు, పుట్టినతేదీ, చిరునామా మార్పిడీ చేసుకునే అవకాశం ఉండేది. ప్రస్తుతం తహసీల్దార్, పురపాలక కమిషనర్ జారీ చేసిన గుర్తింపు పత్రం చూపాల్సిందే. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇచ్చే పత్రంతో విద్యార్థులు మాత్రమే మార్చుకోవచ్చు. ఇతరులకు పని చేయవు. ఓటరు గుర్తింపు పత్రం, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, పాసుపోర్టులో సరైన చిరునామా ఉంటే వాటితో సరి చేసుకోవచ్చు. కరెంట్ బిల్లు, టెలిఫోన్ బిల్లు, గ్యాస్ కనెక్షన్, ధ్రువపత్రం వినియోగించుకోవచ్చు.

మూడు విభాగాలుగా దరఖాస్తులు..

గతంలో సవరణకు రెండు రకాలుగా దరఖాస్తు పత్రాలు ఉండేవి. ప్రస్తుతం వయసు ఆధారంగా మూడు విభాగాలుగా విభజించారు. ఒకటి అయిదేళ్లలోపు పిల్లలు, రెండోది 5 నుంచి 18 ఏళ్ల ఉన్న వారు. మూడోది ఆపై వయసు ఉన్న వారీగా విభాగాలుగా దరఖాస్తు ఫారాలు నిర్దేశించారు. నవీకరణలో ఇదే విధానాన్ని అమలు చేస్తున్నారు. 18 ఏళ్లు పైబడి కొత్తగా దరఖాస్తు చేస్తే సంబంధిత తహసీల్దార్ ధ్రువీకరణ చేసుకోవాల్సి ఉంటుంది.

శిబిరాల ఏర్పాటుపై కసరత్తు

ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో అవసరమైన కేంద్రాలు ఉన్నాయి. అవసరాన్ని బట్టి అదనంగా పురసపాలక సంఘాలు, గ్రామాల్లో స్థానిక మేయరు లేదా చైర్మన్, కమిసనర్లు, సర్పంచ్, కార్యదర్శిని సంప్రదించి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ విషయమై ఒక రోజు ముందుగా సమాచారం అందించేలా కసరత్తు చేస్తున్నారు.

సంక్షేమ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం



మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద..

ఘట్‌కేసర్: తెలంగాణ ప్రజలకు సంక్షేమ పాలనను అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కాంగ్రెస్ నియోజకవర్గ బీ-బ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ల లీకేజీని నిరసిస్తూ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రి, పగలనక ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమైన లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. పరీక్ష పేపర్లను లీక్ చేస్తూ ఉద్యోగాలను అమ్ముకుంటుందని, దీనికి నైతిక బాధ్యత వహించి మంత్రి కేటీరార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఘనాపూర్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పోచారం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, అధికార ప్రతినిధి మాధవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు రమేశ్, మున్సిపల్ అధ్యక్షుడు భద్రయ్య, సురేశ్, శివాజీనాయక్, శ్రీను, బాబా, యూసఫ్, సల్మాన్, రాము, రమేశ్, మణికంఠ, సంతోశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద...

మేడ్చల్: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నా పత్రాల లీకేజీని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి, మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

కీసర: బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ యువతకు అన్ని విధాలా నష్టం వాటిల్లిందని దమ్మాయిగూడ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఆదివారం దమ్మాయిగూడ చౌరస్తాలో టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో సామల శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, సోమేష్, వరగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడ చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తూ..



ఘట్‌కేసర్‌లో నిరసన తెలుపుతున్న మహేశ్‌గౌడ్, గోపాల్‌రెడ్డి తదితరులు

పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించండి



ఇంటి పన్నులు వసూలు చేస్తున్న గ్రామ కార్యదర్శి సురేష్‌రెడ్డి



పన్నులు వసూలు చేస్తున్న కమిషనర్ రాములు

కీసర: ప్రజలంతా తమ ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కీసర గ్రామ కార్యదర్శి సురేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కీసరలో పన్నుల వసూలు నిమిత్తం బిల్‌కలెక్టర్లతో కలిసి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ఆయన మాట్లాడుతూ.. మార్చి 31వ తేదీ వరకు వంద శాతం పన్నులు వసూలు చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 70 శాతం మేర పన్నులు వసూలు చేశామని, మిగతా 30 శాతం పన్నులను కూడా ఈ నెలాఖరులోగా వసూలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిల్‌కలెక్టర్లు రాంబాబు, హాషిమ్, బాల్‌నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు విధిగా చెల్లించాలి

మేడ్చల్: ప్రజలు తమ ఆస్తి పన్నులను మున్సిపాలిటీకి విధిగా చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రాములు కోరారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన ట్యాక్స్ వసూలు డ్రైవ్‌లో ఆయన పాల్గొని పన్నులు వసూలు చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాంచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఘట్‌కేసర్: జెడ్పీ ఎదులాబాద్ పాఠశాల 2016–17 పదో తరగతి బ్యాచ్ పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు, స్నేహితులతో కలిసి గ్రామంలోని భవాని గార్డెన్‌లో సందడి చేశారు. అనంతరం ఉపాధ్యాయులను పూలమాల, శాలువాతో సత్కరించి ఆశీర్వాదాలు తీసుకొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

జవహర్‌నగర్: విద్యార్థిని అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ ఈస్ట్ నందమూరినగర్‌లో నివసించే కొనుసోతు మురళి, సోని దంపతులు కుమార్తె, కుమారుడితో కలిసి నివాసముంటున్నారు. కుమార్తె కావ్య(14) ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. శనివారం పాఠశాలకు వెళ్లి ఇంటికి తిరిగివచ్చి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన చోటల్లా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మంత్రి మల్లారెడ్డి వివాహ వార్షికోత్సవం



మంత్రి మల్లారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న కీసర బీఆర్ఎస్ నేతలు

కీసర: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి వివాహ వార్షికోత్సవాన్ని మేడ్చల్ నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కీసరగుట్ట, చీర్యాల లక్ష్మీనృసింహ స్వామి ఆలయాల వేదపండితులు మంత్రి మల్లారెడ్డి నివాసానికి వెళ్లి స్వామివార్ల ఆశీర్వచనంతో పాటు మహా ప్రసాదాన్ని అందజేశారు. ఇక దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణితాగౌడ్, ఎంపీపీ మల్లారపు ఇందిరాలక్ష్మీనారాయణ, కీసర మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి అందరి సమక్షంలో కేక్ కట్ చేశారు. వేడుకల్లో చీర్యాల ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ, కీసర సర్పంచ్ మాధురి, ఎంపీటీసీలు తటాకం నారాయణ పాల్గొన్నారు.

కార్మికులకు సబ్బులు, నూనె, నగదు పంపిణీ

మేడ్చల్: పట్టణంలోని 12వ వార్డు పారిశుద్ధ్య కార్మికులకు కౌన్సిలర్ బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్ సబ్బులు, నూనె పంపిణీ చేశారు. కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె, ఖర్చుల నిమిత్తం నగదు అందజేసి వారి సేవలను కొనియాడారు. మంత్రి మల్లారెడ్డి పెళ్లి రోజు సందర్భంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో..

ఘట్‌కేసర్: మంత్రి చామకూర మల్లారెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య, వైస్ చైర్మన్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి మంత్రి నివాసంలో ఆదివారం ఆయన్ను కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జంగయ్యయాదవ్, కౌన్సిలర్ మల్లేశ్, దేవేందర్‌ముదిరాజ్, జగన్‌మోహన్‌రెడ్డి, నర్సింగ్‌రావు, విజయ్‌పాల్గొన్నారు.



మేడ్చల్: కార్మికులకు సబ్బులు, నూనె పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ ప్రియాంక యాదవ్



కురుమలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

జవహర్‌నగర్: కురుమలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కురుమ సంఘం జవహర్‌నగర్ అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని బీరప్ప ఆలయంలో సంఘం పూర్తిస్థాయి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మేకల అయ్యప్ప, అధ్యక్షుడిగా మండల సురేందర్, ప్రధాన కార్యదర్శిగా దయ్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా బెల్లం శ్రీనివాస్, కేశపురం వెంకటేష్, నోముల యాదగిరి, కోశాధికారిగా అన్న శ్రీనివాస్, గుత్తెదారు సాయి, ప్రచార కార్యదర్శులుగా జంగిడి శ్రీనివాస్, చెట్కూరి లింగం, ఎనుగుల్ల నవీన్, కొలుపుల వెంకన్న, సహాయ కార్యదర్శులుగా యాలాల సునీత, బింగి సిద్దులు, బెల్లం రాజు, ముఖ్య సలహాదారులుగా మేకల రాజు, సుంకె బిక్షపతి, నోముల చంద్రయ్య, మరాటి ఎల్లయ్య, సలహాదారులుగా కొలుపుల మీనయ్య, బింగి నర్సింహ, దయ్యాల ఐలయ్య, కుండె రవీందర్, దుమ్మాల బూదేవి, దేవనారి పవన్‌కుమార్, ముదురు దూడయ్య, రాగుల ఐలయ్యతో పాటు పలువురు కార్యకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

వీకర్ సెక్షన్ కాలనీలో కౌన్సిలర్ పర్యటన



కాలనీలో పర్యటిస్తున్న కౌన్సిలర్ రాజశేఖర్

పోచారం: యమ్నంపేట్‌లోని వీకర్ సెక్షన్ కాలనీలో కౌన్సిలర్ చింతల రాజశేఖర్ ఆదివారం పర్యటించి స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడో వార్డులో మౌలిక వసతుల కల్పనతో పాటు పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వార్డులో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు జవాజీ, లక్ష్మణ్ ముదిరాజ్, మీసాల జాను, యోగానంద్, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

మునీరాబాద్‌లో క్రికెట్ టోర్నీ

మేడ్చల్‌రూరల్: మంత్రి మల్లారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని మునీరాబాద్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గ్రామానికి చెందిన కుతాడి బ్రదర్స్ నిర్వహించిన టోర్నీలో పలు జట్లు పాల్గొనగా విన్నర్‌కు రూ.5 వేలు, రన్నరప్ జట్టుకు రూ.3 వేల నగదుతో ట్రోఫిలను వార్డు సభ్యుడు కుతాడి నరేందర్, మాజీ సర్పంచ్ మహేందర్‌లు అందజేశారు. కార్యక్రమంలో కర్నాటకం రాజశేఖర్, గూడూ రు రాజు, వార్డు సభ్యులు శ్యామలరమేష్, బిక్షపతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కుతాడి బ్రదర్స్

మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న పాండు, అరుణ్‌కుమార్

ఘట్‌కేసర్: మహనీయులకు పూలమాల కార్యక్రమంలో భాగంగా ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ మండల ఇన్‌చార్జి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా బీజేపీ సీనియర్ నేత యంనంపేట్‌కు చెందిన పత్తెపు పాండు హాజరై మహనీయుల చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, అంబేడ్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బాలయ్య, రాజేశ్, మోహన్‌రావు, సత్యం, మల్లేశ్, శ్రీరాం, రిషికుమార్, గణేశ్, ఆనంద్, రఘు, మనీశ్, విష్ణు, నిఖిల్, భరత్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో కాంగ్రెస్ నేతలు

మేడ్చల్: మండలంలోని గౌడవెల్లి గ్రామ నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పీసీసీ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి, సర్పంచ్ సురేందర్‌ముదిరాజ్ తదితర నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

జవహర్‌నగర్: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని జవహర్‌నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ సుక్కమ్మబస్తీకి చెందిన గీతాంజలికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.35 వేల చెక్కును ఆదివారం ఆయన అందచేశారు. కార్యక్రమంలో రెడ్డిశెట్టి మహేష్, శ్రీనాథ్, శ్రీమన్నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

వైఎస్సార్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



బస్ షెల్టర్ ప్రారంభించిన విశ్రాంత కలెక్టర్ ఎంవీ రెడ్డి

ఘట్‌కేసర్: యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, గ్రామాభివృద్ధి ఎజెండాగా వారు పని చేయాలని విశ్రాంత కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. అవుషాపూర్‌లో జాతీయ రహదారిపై వైఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన బస్ షెల్టర్‌ను ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ కావేరితో కలిసి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శోభారాణి, వార్డు సభ్యులు రాధ, రవినాయక్, మల్లేశ్, నాయకులు మశ్చేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి రామోజీ, దామోదర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిచ బాలు యాదవ్, బాలకష్ణ, సాయిలు, మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, సదానంద్‌రెడ్డి పాల్గొన్నారు.

కమనీయం మల్లన్న కల్యాణం

పూడూర్ మల్లన్న కల్యాణంలో మంత్రి మల్లారెడ్డి దంపతులు



స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న మంత్రి మల్లారెడ్డి దంపతులు



మల్లన్న–కేతమ్మల కల్యాణం అనంతరం బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

మేడ్చల్‌రూరల్: మండలంలోని పూడూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం ఆదివారం కమనీయంగా సాగింది. గ్రామ యాదవ సంఘం, సర్పంచ్ బాబుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం మల్లన్న–కేతమ్మల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సోమేశ్‌యాదవ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం అగ్ని గుండాలు, బండ్లు తిప్పడం, అదేవిధంగా మహిళలు ప్రత్యేకంగా బోనాలు చేసి ఒగ్గుడోళ్ల తాళాలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ స్వామి వారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా పూడూర్, గోసాయిగూడ చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కల్యాణంలో మంత్రి మల్లారెడ్డి దంపతులు...

మల్లన్న జాతర సందర్భంగా మంత్రి మల్లారెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాదవులు మల్లారెడ్డి దంపతులను, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డిలకు గ్రామ సర్పంచ్ బాబుయాదవ్ గొర్రెపిల్ల, గొంగడి బహూకరించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం భవన నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేసి భవన నిర్మాణానికి రూ.5లక్షలు విరాళంగా ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్‌యాదవ్, గొల్లకిట్టు యాదవ్, నవీన్‌యాదవ్, సాయియాదవ్, పెద్ద గొల్ల బాలయ్యయాదవ్, మల్లేశ్‌యాదవ్, గోపాల్‌యాదవ్, క్రిష్ణయాదవ్, ఉపసర్పంచ్ వెంకటేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేశ్, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, కౌన్సిలర్లు హరిక్రిష్ణ, దేవా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.